**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 14 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

విషయం : **కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ చట్ట (సవరణ) బిల్లును తిరస్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

విద్యుత్ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు అమలు జరిగితే సామాన్య ప్రజలకు హాని కలగడంతోపాటు రాష్ట్రాల హక్కులకు విఘాతం కలుగుతుంది కనుక ఆ బిల్లును తిరస్కరించవలసిందిగా కోరుతూ మీకు మే 13న లేఖ వ్రాసియున్నాము. కాగా, కేంద్ర బిల్లులో ప్రతిపాదించిన సవరణల్లో కొన్ని అంశాలపై అవి ఏ విధంగా నష్టకరమైనవో వివరించి, ఆయా క్లాజులకు సవరణలు ప్రతిపాదిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ కార్యదర్శి కేంద్రానికి ఒక లేఖ వ్రాసినట్లు తెలిసింది. క్రాస్ సబ్సిడీ విధానం కొనసాగాలని, ఇఆర్‌సిలను రాష్ట్ర ప్రభుత్వమే నియమించాలని, జాతీయ గ్రిడ్‌కు కాంట్రాక్టులతో ముడిపెట్టరాదని... ఇలాంటి అంశాలు అందులో పేర్కొన్నారు. కేంద్ర బిల్లులోని వివిధ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యతిరేకించినట్టు కనిపిస్తున్నది. ఇది మంచి విషయం. కాని హానికరమైన ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం తరపున కోరలేదు. కేంద్రం ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు ప్రధాన మంత్రికీ, కేరళ ముఖ్యమంత్రి శ్రీ పినరయి విజయన్ కేంద్ర విద్యుత్ మంత్రికి గత నెలలోనే లేఖలు వ్రాసిన విషయం మీ దృష్టికి వచ్చేవుంటుంది. కేంద్ర ప్రతిపాదనలవల్ల కలిగే నష్టాలను అంశాలవారీగా వ్యతిరేకిస్తూనే ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని వారిద్దరూ ఆ లేఖల్లో కేంద్రాన్ని కోరారు. ఇంధన శాఖ కార్యదర్శి లేఖలో వివిధ అంశాలను వ్యతిరేకించినప్పటికీ బిల్లుకు క్లాజులవారీగా సవరణలు సూచించారేతప్ప మొత్తం బిల్లును తిరస్కరించ లేదు.

రాష్ట్ర హక్కుల్ని తిరస్కరించే ఈ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలని కోరి ఉండాల్సింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, ఎస్‌సి, ఎస్‌టి, ఇతర బలహీనవర్గాలకు చెందిన గృహ వినియోగదార్లకు ఉచిత విద్యుత్, సామాన్యులకు ఉపకరించే క్రాస్ సబ్సిడీ విధానం కొనసాగడానికి కేంద్ర బిల్లు విఘాతం కలిగిస్తుంది కనుక దాన్ని పూర్తిగా తిరస్కరిస్తూ ప్రకటించాలని కోరుతున్నాము. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, వ్యవసాయ ఆర్డినెన్స్, పిఎం కేర్స్ నిధుల్లో రాష్ట్రాలకు వాటా నిరాకరణ తదితర రూపాల్లో ఒకదాని వెంట మరొకటిగా రాష్ట్రాల హక్కులను కేంద్రం నిరాకరిస్తోంది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి